




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
జనవరి 4, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## జలాలపై చర్చ..
## గాఢ నిద్రలో బీజేపీ ఎమ్మెల్యేలు

- కీలక అంశంపై అసెంబ్లీలో చర్చ
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న మంత్రి ఉత్తమ్
- బ్రిజేష్ ట్రైబ్యునల్ తీర్పుపై ప్రస్తావన
- బీఆర్ఎస్ ఆరోపణలకు గట్టి సమాధానం
- బాధ్యతారాహిత్యంపై విమర్శలు

తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా జలాలు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కీలక చర్చ జరుగుతున్న వేళ బీజేపీ ఎమ్మెల్యేలు సభలో నిద్రిస్తున్న దృశ్యాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీశాయి. రాష్ట్ర భవిష్యత్తుకు కీలకమైన జల వనరుల అంశంపై చర్చ జరుగుతున్న సమయంలో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యాన్ని ఈ ఘటన ప్రతిబింబిస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సభలో చోటుచేసుకున్న ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## బీఆర్ఎస్ అబద్ధాపు ప్రచారాలను
# తిప్పికొట్టండి

- నిజాలు, గణాంకాలతో ప్రజల్లోకి వెళ్లాలి
- సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు
- బీఆర్ఎస్ పాలనలో జరిగిన జలద్రోహాన్ని బహిర్గతం చేయాలి
- ట్రైబ్యునల్ తీర్పు వరకూ చట్టబద్ధమైన మార్గమే
- 90 టీఎంసీల నీటి ప్రణాళికపై పూర్తి స్పష్టత
- తాగునీరు, రైతుల హక్కులపై ఎలాంటి రాజీ లేదు



కృష్ణా నది జలాల అంశాన్ని అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ చేస్తున్న అబద్ధపు ప్రచారం తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజాప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో సీఎం స్పష్టమైన రాజకీయ దిశానిర్దేశం చేశారు. కృష్ణా జలాల విషయంలో గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన తప్పులు, తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మౌనంగా ఉండకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఆదేశించారు. "వాళ్లు అబద్ధాలతో రాజకీయం చేస్తే, మనం నిజాలతో సమాధానం చెప్పాలి" అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా ఎలా తగ్గిందో, ఆంధ్రప్రదేశ్ అక్రమంగా నీటిని తరలించుకుపోతే అప్పటి ప్రభుత్వం ఎలా కళ్లు మూసుకుని కూర్చుందో ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు.



# వెనెజులాపై అమెరికా దాడి

- అంతర్జాతీయ రాజకీయాల్లో పెను ప్రకంపన
- అధ్యక్షుడు మదురో నిర్బంధం అంటూ ట్రంప్ సంచలన ప్రకటన.
- సార్వభౌమాధికారంపై దాడి అంటూ రష్యా ఘాటైన ఖండన
- 'అగ్రరాజ్య ఉగ్రవాదం'గా అభివర్ణించిన క్యూబా
- ఐక్యరాజ్యసమితి చార్టర్ ఉల్లంఘన అని ఇరాన్ ఆగ్రహం
- అత్యవసర భద్రతా మండలి సమావేశం కోరిన దేశాలు

వెనెజులాపై అమెరికా చేపట్టిన సైనిక చర్య అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. లాటిన్ అమెరికా ప్రాంతంలో శనివారం చోటుచేసుకున్న ఈ పరిణామం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. వెనెజులాపై అమెరికా భారీ సైనిక దాడికి పాల్పడిందని, ఈ దాడిలో ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోతో పాటు ఆయన భార్యను కూడా అదుపులోకి తీసుకుని దేశం నుంచి తరలించామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతా ద్వారా ప్రకటించడం సంచలనంగా మారింది. ఈ ప్రకటన వెలువడిన వెంటనే పలు



## ఆపరేషన్ సిందూర్‌పై చైనాకు వంత పాడిన పాక్

- ఘర్షణలు తగ్గించడంలో చైనా పాత్ర ఉందన్న పాక్ వాదన
- మే 6%-%10 మధ్య చైనా నిరంతర సంప్రదింపులు
- బీజింగ్ సింపోజియంలో వాంగ్ యీ వ్యాఖ్యలు
- మూడో పక్ష జోక్యం లేదన్న భారత్ స్పష్టం
- చైనా-పాక్ దగ్గరపడ్డంపై భద్రతా ఆందోళనలు

2లో

## తెలంగాణ నీళ్ల హక్కులపై
# పదేళ్ల మోసం


- పాలమూరును అటకెక్కించిన బీఆర్ఎస్: ఉత్తమ్
- పాలమూరు-రంగారెడ్డి చారిత్రక తప్పిదాలను సరిదిద్దుతున్నాం: ఉత్తమ్
- అప్పుల పాలన-ప్రాజెక్టుల శూన్యం
- పాలమూరు-రంగారెడ్డిపై కుట్రలు, కాలయాపన
- 90 టీఎంసీలతోనే ప్రాజెక్టు పూర్తి
- కాంగ్రెస్ హయాంలో చుక్కనీరు బయటకు పోనివ్వం

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇది ఘనమైన ఆరంభం: సీఎం చంద్రబాబు

- పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం
- బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికలో వెల్లడైన గణాంకాలు
- దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి

పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల కాలానికి (ఏప్రిల్-డిసెంబర్ 2025) దేశవ్యాప్తంగా వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో ఏపీ ఏకంగా 25.3 శాతం వాటాను దక్కించుకుంది. ఈ విషయాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా తన తాజా ఆర్థిక నివేదికలో వెల్లడించింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (%జవీ×జు%) డేటా ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఈ మేరకు ఫోర్బ్స్ బిజినెస్ మేగజైన్ ఓ కథనం వెలువరించింది.దదీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజలకు శుభవార్త అని, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వ ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. "ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త, కొత్త సంవత్సరానికి ఘనమైన ఆరంభం. మా ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల ప్రభావాన్ని, ప్రత్యేకించి,

- మిగతా 2వ పేజీలో





### మెక్సికోలో 6.3 తీవ్రత భూకంపం
## ప్రజల్లో భయాందోళన

- అకాపుల్కో సమీపంలో భూకంప కేంద్రం
- దక్షిణ, మధ్య మెక్సికోలో తీవ్ర ప్రకంపనలు
- ఇద్దరు మృతి, పలువురికి గాయాలు
- ప్రభుత్వం అప్రమత్తం-సహాయక చర్యలు ప్రారంభం
- ప్రెస్‌మీట్ మధ్యలోనే నిలిపివేత

మెక్సికోలో శక్తివంతమైన భూకంపం సంభవించి ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. రిక్టర్ స్కేల్‌పై ఈ భూకంప తీవ్రత 6.3గా నమోదైనట్లు

2లో



## అంజన్న దయతో పునర్జన్మ

- విద్యుత్ ప్రమాదం నుంచి కాపాడారు
- గిరి ప్రదక్షిణ సాకారానికి కరసేవ చేస్తా
- అంజన్న కృపతో 2 రాష్ట్రాలు బాగుండాలి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

# డ్రగ్స్ తీసుకుంటూ.. పోలీసులకు చిక్కిన ఎమ్మెల్యే కుమారుడు!

- జమ్మలమడుగు ఎమ్మెల్యే కుమారుడు అరెస్ట్
- డ్రగ్స్ తీసుకుంటూ పోలీసులకు చిక్కిన సుధీర్ రెడ్డి
- డ్రగ్స్ టెస్టులో పాజిటివ్‌గా నిర్ధారణ



జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డి అరెస్ట్ అయ్యాడు. సుధీర్ రెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పోలీసులకు చిక్కాడు. డ్రగ్స్ టెస్టులో సుధీర్ రెడ్డికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. సుధీర్ రెడ్డితో పాటు మరొకరిని పోలీసులు

# అంజన్న దయతో పునర్జన్మ

జగిత్యాల:కొండగట్టు అంజన్న(ఆంజనేయస్వామి) తమ ఇంటి ఇలవేల్పు అని.. గతంలో ఓ విద్యుత్ ప్రమాదం నుంచి ఆయన దయతోనే తనకు పునర్జన్మ లభించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కొండగట్టు అంజన్న దయతో రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శనివారం తెలంగాణలోని జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో రూ.35.19కోట్ల టీటీడీ నిధులతో దీక్ష విరమణ మండపం, 96 గదుల వసతి సముదాయ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. హైదరాబాద్‌లోని బేగంపేట నుంచి చాపర్ ద్వారా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్‌టీయూ కళాశాల వద్ద గల హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అనంతరం పవన్ కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కొండగట్టులో 'వాయుపుత్ర సదన్' పేరిట 98 వసతి గదులు, సుమారు 2 వేల మంది హనుమాన్ దీక్ష విరమణ చేసేవిధంగా మండప నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పవన్ మాట్లాడారు. గతంలో కొండగట్టు పర్యటన సందర్భంగా వసతి గదుల నిర్మాణం, అభివృద్ధి పనులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, టీటీడీ సహకారంతో నిధుల మంజూరుకు కృషి చేశానన్నారు. తెలంగాణ ప్రభుత్వం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయ మాస్టర్‌ప్లాన్ అమలుకు శ్రీకారం చుట్టడం హర్షణీయమని పేర్కొన్నారు. కొండగట్టు గిరి ప్రదక్షిణకు మార్గం సుగమం చేసేందుకు అవసరమైతే తానే కర సేవకుడిని అవుతానన్నారు. అనంతరం పవన్ నాచుపల్లి సమీపంలోని బృందావనం రిసార్ట్‌కు చేరుకున్నారు. తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన 148 మంది సర్పంచ్‌లు, ఉపసర్పంచులు వార్డు మెంబర్లతో భేటీ అయ్యారు. తర్వాత జనసేన ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. తెలంగాణ జన సైనికులకు అండగా ఉంటానని, ప్రతి ఒక్కరూ ప్రజల పక్షాన పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కాగా, బృందావనం రిసార్ట్ దగ్గర పవన్ అభిమానులు ఆందోళనకు దిగారు. తమను రిసార్ట్ లోపలికి అనుమతించాలంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

# వెనెజులాపై అమెరికా దాడి

దేశాలు తీవ్రంగా స్పందించాయి. ముఖ్యంగా రష్యా, ఇరాన్, క్యూబా దేశాలు అమెరికా చర్యను తీవ్ర పదజాలంతో ఖండించాయి. ఇది వెనెజులా సార్వభౌమాధికారంపై, ప్రాదేశిక సమగ్రతపై బహిరంగ దాడి అని అవి అభివర్ణించాయి.అమెరికా చర్య అంతర్జాతీయ చట్టాలకు పూర్తిగా విరుద్ధమని రష్యా విదేశాంగ శాఖ ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇలాంటి దాడులకు ఏ విధమైన న్యాయసమ్మత కారణాలు చెప్పినా అవి నిలకడలేనివేనని స్పష్టం చేసింది. కేవలం సైద్ధాంతిక శత్రుత్వం, రాజకీయ ఆధిపత్య ధోరణుల కారణంగానే అమెరికా ఈ చర్యకు పాల్పడిందని రష్యా ఆరోపించింది. లాటిన్ అమెరికా ప్రాంతం శాంతి క్షేత్రంగా ఉండాలని, అక్కడి దేశాలు తమ భవిష్యత్తును స్వేచ్ఛగా నిర్ణయించుకునే హక్కు కలిగి ఉండాలని రష్యా స్పష్టం చేసింది. వెనెజులా ప్రజలకు తమ పూర్తి సంఘీభావం ఉంటుందని, వారి సార్వభౌమాధికారాన్ని కాపాడాల్సిన బాధ్యత అంతర్జాతీయ సమాజానిదేనని రష్యా ప్రకటించింది. ఈ పరిణామాల నేపథ్యంలో వెనెజులా అభ్యర్థన మేరకు తక్షణమే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని రష్యా డిమాండ్ చేసింది. క్యూబా కూడా అమెరికా దాడిపై ఘాటుగా స్పందించింది. క్యూబా అధ్యక్షుడు మిగ్యూల్ డియాజ్-కెనెల్ ఈ దాడిని "నేరపూరిత చర్య"గా అభివర్ణించారు. ఇది వెనెజులా ప్రజలపై జరుగుతున్న అగ్రరాజ్య ఉగ్రవాదమని ఆయన సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యానించారు. లాటిన్ అమెరికా దేశాలపై అమెరికా ఎన్నాళ్లుగానో కొనసాగిస్తున్న జోక్య ధోరణికి ఇది మరో ఉదాహరణ అని క్యూబా విమర్శించింది. వెనెజులా ధైర్యవంతులైన ప్రజలు ఈ దాడిని ఎదుర్కొనే శక్తి కలిగి ఉన్నారని, క్యూబా ప్రభుత్వం వారి పక్షానే నిలుస్తుందని డియాజ్-కెనెల్ స్పష్టం చేశారు. క్యూబా విదేశాంగ మంత్రి బ్రూనో రోడ్రిగ్జ్ కూడా అమెరికా చర్యను తీవ్రంగా ఖండిస్తూ, ఇది అంతర్జాతీయ న్యాయ సూత్రాలను తుంగలో తొక్కిన పిరికిపంద చర్య అని వ్యాఖ్యానించారు.

# జలాలపై చర్చ.. గాఢ నిద్రలో బీజేపీ ఎమ్మెల్యేలు

రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కృష్ణా జలాలు, పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టులపై సుదీర్ఘంగా వివరిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గణాంకాలు, జీవోలు, ట్రైబ్యునల్ అంశాలు, కేంద్ర ప్రభుత్వ పాత్ర వంటి అంశాలను మంత్రి స్పష్టంగా వివరించారు. ముఖ్యంగా బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ త్వరలో తీర్పు వెలువరించే అవకాశాలపై ఆయన ప్రస్తావించారు. ఇంత కీలక అంశాలపై చర్చ జరుగుతుండగా, సభలో కొందరు బీజేపీ ఎమ్మెల్యేలు నిద్రలోకి జారడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ చర్చలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఆరోపణలను గట్టిగా తిప్పికొట్టారు. కృష్ణా జలాల విషయంలో గత పాలనలో జరిగిన తప్పిదాలను వివరించడంతో పాటు, ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సభకు వివరించారు. పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టును చట్టబద్ధంగా, దశలవారీగా ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్రం నుంచి తీసుకోవాల్సిన అనుమతులు, ట్రైబ్యునల్ తీర్పుల ప్రాధాన్యం వంటి అంశాలను కూడా ఆయన వివరించారు. ఈ సందర్భంగా కేంద్రం తరఫున తీసుకోవాల్సిన చర్యలపై కూడా స్పష్టమైన సూచనలు చేశారు. అయితే ఇలాంటి కీలక చర్చ జరుగుతున్న సమయంలో ప్రభుత్వ వాదనలను విని, వాటిపై తమ అభిప్రాయాలు, విమర్శలు వ్యక్తం చేయాల్సిన బాధ్యత ప్రతిపక్షాలదేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ముఖ్యంగా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా బీజేపీ ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రయోజనాలపై గట్టిగా మాట్లాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. అలాంటి సమయంలో సభలో నిద్రపోవడం ప్రజా సమస్యలపై వారి చిత్తశుద్ధిపై ప్రశ్నలు లేవనెత్తుతోందని విమర్శలు వస్తున్నాయి. ఈ ఘటనపై కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. "రాష్ట్రానికి నీటి హక్కులు, రైతుల భవిష్యత్తు వంటి అంశాలపై చర్చ జరుగుతుంటే బీజేపీ ఎమ్మెల్యేలకు నిద్ర వస్తోంది. ఇది వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనం" అని కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ ఆరోపణలకు సమాధానం ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని, కానీ బీజేపీ నుంచి సరైన స్పందన లేకపోవడం ఆశ్చర్యంగా ఉందని అంటున్నారు. మొత్తం మీద కృష్ణా జలాలు, పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు వంటి కీలక అంశాలపై జరుగుతున్న అసెంబ్లీ చర్చలో బీజేపీ ఎమ్మెల్యేల నిద్ర దృశ్యాలు రాజకీయంగా పెద్ద దుమారానికి దారి తీసాయి. రాష్ట్ర ప్రయోజనాలపై చర్చ జరిగే వేళ ప్రజాప్రతినిధులు మరింత బాధ్యతతో వ్యవహరించాలని ప్రజాభిప్రాయం వ్యక్తమవుతోంది

# భ్రమరాంబిక ప్రాపర్టీస్ ప్రధాన కార్యాలయంలో నూతన డైరీ ఆవిష్కరణ

### హాజరైన ప్రముఖ రియాల్టర్ కత్తుల రాంబాబు, గుండెగోని మధు గౌడ్





ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధిఎల్ బి నగర్ లో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ భ్రమరాంబిక ప్రాపర్టీస్ ప్రధాన కార్యాలయంలో సి.ఎండి బండారు మణిదీప్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జిశాన్ పటేల్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ రియాల్టర్స్ కత్తుల రాంబాబు,గుండెగోని మధు గౌడ్, ప్రాపర్టీస్ అడ్వైజర్ వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, హాజరై నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే రియల్ ఎస్టేట్ రంగంలో మంచి పేరు, ప్రఖ్యాతలు సంపాదించి భ్రమరాంబిక ప్రాపర్టీస్ సంస్థని ఏర్పాటు చేసి పేద, మధ్యతరగతి ప్రజలు ఇన్వెస్ట్ చేసే విధంగా ఫామ్ లాండ్స్, హెచ్ ఎం డి, డిటిసిపి లేఔట్లను ఏర్పాటు చేస్తూ పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్న బండారు మణిదీప్, దిశాన్ పటేల్ లను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాస్తు అడ్వైజర్ జక్కుల రాము యాదవ్, క్రైమ్ మిర్రర్ ఎల్బీనగర్ రిపోర్టర్ ఏలే భాస్కర్, ప్రముఖ రియాల్టర్ ఢిల్లీ వెంకట్, సోమేశ్వర్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ నీళ్ల హక్కులపై పదేళ్ల మోసం

తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నది జలాలు, పాలమూరు%-%రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై జరిగిన చర్చ రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా మారింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వాస్తవాలు, గణాంకాలతో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను తీవ్రంగా ఎండగట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి లక్షా 83 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసినా, కృష్ణా బేసిన్‌లో ఒక్క పూర్తి ప్రాజెక్టును కూడా రాష్ట్రానికి అందించలేకపోయారని ఆయన ఆరోపించారు. ఈ అప్పుల భారంతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బీఆర్ఎస్ ప్రభుత్వం దెబ్బతీసిందని, కానీ రైతులకు అవసరమైన నీటి భద్రతను మాత్రం కల్పించలేదని విమర్శించారు. అందుకే బీఆర్ఎస్ పాలకులు తెలంగాణ ప్రజల పట్ల జలద్రోహం చేశారని, వారి పాలన చరిత్రలో జలవనరుల విషయంలో ఇది మాయని మచ్చగా మిగిలిపోతుందన్నారు. పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాలను సరిదిద్దే బాధ్యత ఇప్పుడు తమ ప్రభుత్వంపై ఉందని, ఆ బాధ్యతను పూర్తి చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నామని ఉత్తమ్ స్పష్టం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయినప్పటికీ తెలంగాణ రాష్ట్రం ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, ఇది రైతుల కష్టం, ప్రభుత్వ సమర్థ నిర్వహణకు నిదర్శనమని ఆయన తెలిపారు. నీటి వనరులపై భయాందోళన సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనే బీఆర్ఎస్ ప్రయత్నాలు విఫలమవుతాయని స్పష్టం చేశారు. పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, మొత్తం 90 టీఎంసీల నీటితోనే ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు. ఇందులో మైనర్ ఇరిగేషన్ సేవింగ్స్ ద్వారా 45 టీఎంసీలు, గోదావరి జలాల డైవర్షన్ ద్వారా మరో 45 టీఎంసీలు వినియోగించనున్నామని తెలిపారు. ఇది బీఆర్ఎస్ ప్రభుత్వమే గతంలో జారీ చేసిన జీవో ప్రకారమేనని, 2022లో అప్పటి ప్రభుత్వమే ఈ విధానాన్ని అంగీకరించిందని గుర్తుచేశారు. అయినా ఇప్పుడు అదే అంశాన్ని వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 2014 నుంచి 2023 మధ్యకాలంలో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి సుమారు 1200 టీఎంసీల కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ అక్రమంగా తరలించుకుపోయిందని ఉత్తమ్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఉమ్మడి రాష్ట్ర కాలంతో పోలిస్తే బీఆర్ఎస్ పాలనలోనే కృష్ణా జలాల దోపిడీ ఎక్కువగా జరిగిందని, అయినా అప్పటి ప్రభుత్వం ఏపీ అక్రమ ప్రాజెక్టులపై ప్రశ్నించకపోవడం ఆశ్చర్యకరమన్నారు. పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టుకు హైడ్రాలజీ క్లియరెన్స్, పర్యావరణ అనుమతులు, ఇరిగేషన్ ప్లానింగ్ క్లియరెన్స్, అంతర్రాష్ట్ర అనుమతులు ఏవీ లేకుండానే పనులు ప్రారంభించారని, జూరాల నుంచి ప్రాజెక్టును శ్రీశైలానికి మార్చడం ద్వారా తీరని నష్టం జరిగిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మోజుతో కుట్రపూరితంగా పాలమూరు ప్రాజెక్టును పక్కన పెట్టారని, ఫలితంగా వ్యయం భారీగా పెరిగి ఇప్పుడు దాదాపు 80 వేల కోట్ల రూపాయలకు చేరిందన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇది ఘనమైన ఆరంభం: సీఎం చంద్రబాబు

సకాలంలో మరియు పారదర్శకంగా ప్రోత్సాహకాల పంపిణీ కోసం ఎస్క్రో-ఆధారిత యంత్రాంగాన్ని ప్రవేశపెట్టడం, అలాగే స్పష్టమైన, రంగాల వారీ విధానాలను ప్రవేశపెట్టడం వంటి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కార్యక్రమాల ప్రభావాన్ని ఇది ప్రతిబింబిస్తుంది" అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంపై నమ్మకముంచి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ప్రకారం, ఈ తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ.26.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ తర్వాత ఒడిశా (13.1 శాతం), మహారాష్ట్ర (12.8 శాతం) రాష్ట్రాలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి.



# ఆపరేషన్ సిందూర్‌పై చైనాకు వంత పాడిన పాక్

చైనాకు వంత పాడుతూ పాకిస్థాన్ చేసిన తాజా వ్యాఖ్యలు ఆపరేషన్ సిందూర్‌పై అంతర్జాతీయ రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీస్తున్నాయి. భారత్%-%పాక్ మధ్య జరిగిన సైనిక ఉద్రిక్తతలను తగ్గించడంలో చైనా కీలక పాత్ర పోషించిందన్న బీజింగ్ వాదనను పాకిస్థాన్ అధికారికంగా సమర్థించడమే దీనికి కారణం. శాంతి స్థాపన కోసం చైనా దౌత్యం పనిచేసిందని పాక్ బహిరంగంగా చెప్పడం గమనార్హంగా మారింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్, పాకిస్థాన్ మధ్య చెలరేగిన ఉద్రిక్తతలను తగ్గించడంలో తాము కీలకంగా వ్యవహరించామని చైనా ఇప్పటికే పేర్కొనగా, తాజాగా ఆ వాదనకు పాక్ మద్దతు పలికింది. పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి తాహిర్ అంద్రాబి శనివారం మాట్లాడుతూ, భారత్%-%పాక్ ఘర్షణలు జరుగుతున్న సమయంలో చైనా నిరంతరం పాకిస్థాన్‌తో సంప్రదింపులు జరిపిందని వెల్లడించారు. ముఖ్యంగా మే 6 నుంచి మే 10 వరకు చైనా తమతో టచ్‌లో ఉందని, ఘర్షణలకు ముందు, ఆ తరువాత కూడా భారత్‌తో చైనా సంప్రదింపులు జరిపి ఉండవచ్చని వ్యాఖ్యానించారు. ఈ పరిణామాలన్నీ కలిపి చూస్తే, చాలా సానుకూల వాతావరణంలో ఉద్రిక్తతలు తగ్గించడంలో చైనా కీలక పాత్ర పోషించిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో శాంతి, భద్రతను కాపాడేందుకు చైనా దౌత్యం దోహదపడిందన్న చైనా వాదన పూర్తిగా సరైనదేనని తాహిర్ స్పష్టం చేయడం విశేషం. ఈ వ్యాఖ్యలకు నేపథ్యంగా మంగళవారం బీజింగ్‌లో జరిగిన ఒక సింపోజియం ఉంది. ఆ సమావేశంలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ కీలక వ్యాఖ్యలు చేశారు. 2025లో చైనా మధ్యవర్తిత్వం వహించిన అంతర్జాతీయ రాజకీయ ఉద్రిక్తతల జాబితాలో భారత్%-%పాక్ ఘర్షణ కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో అనుమానాలకు దారితీయగా, ఇప్పుడు పాకిస్థాన్ అదే నిజమని బహిరంగంగా ఒప్పుకోవడం ద్వారా చైనాకు వంత పాడినట్లయ్యింది. అయితే ఈ అంశంపై భారత్ వైఖరి పూర్తిగా భిన్నంగా ఉంది. గతేడాది మే నెలలో పాకిస్థాన్‌తో జరిగిన ఘర్షణను ఇరుదేశాల సైన్యాల డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ద్వారానే పరిష్కరించుకున్నామని భారత్

# మెక్సికోలో 6.3 తీవ్రత భూకంపం

అధికారులు వెల్లడించారు. శనివారం చోటుచేసుకున్న ఈ ప్రకంపనలతో మెక్సికోలోని పలు ప్రాంతాలు ఒక్కసారిగా వణికిపోయాయి. భూకంపం రావడంతో ఇళ్లు, కార్యాలయాలు, వాణిజ్య సముదాయాల్లో ఉన్న ప్రజలు ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. కొన్ని ప్రాంతాల్లో భవనాలు ఊగిపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు లోనయ్యారు. జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ భూకంప కేంద్రం మెక్సికో గెరేరో రాష్ట్రంలోని అకాపుల్కో సమీపంలో గుర్తించారు. భూకంప కేంద్రం భూమికి సుమారు 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రకంపనలు గెరేరో రాష్ట్రంతో పాటు దక్షిణ, మధ్య మెక్సికో ప్రాంతాలపై కూడా ప్రభావం చూపినట్లు సమాచారం. ముఖ్యంగా అకాపుల్కో, మెక్సికో సిటీ పరిసర ప్రాంతాల్లో భూకంప తీవ్రత ఎక్కువగా అనుభవించారని స్థానికులు చెబుతున్నారు. తీవ్ర ప్రకంపనల కారణంగా పలుచోట్ల భవనాల్లో స్వల్ప పగుళ్లు ఏర్పడ్డాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కొన్ని పాత భవనాలు కొద్దిగా దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందినట్లు సమాచారం అందగా, మరికొందరు గాయపడినట్లు తెలుస్తోంది. అయితే పూర్తి స్థాయి ప్రాణ, ఆస్తి నష్టం వివరాలను ఇంకా అంచనా వేస్తున్నామని అధికారులు వెల్లడించారు. భూకంపం అనంతరం విద్యుత్ సరఫరా, కమ్యూనికేషన్ వ్యవస్థలు కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా నిలిచిపోయాయని సమాచారం. భూకంపం సంభవించిన వెంటనే మెక్సికో ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక యంత్రాంగం, అగ్నిమాపక దళాలు, రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగాయి. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుని ఉన్నారా అనే కోణంలో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ అవసరమైన సహాయ చర్యలు అందిస్తున్నారు. ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవలను సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఇదే సమయంలో నూతన సంవత్సరం సందర్భంగా మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షెయిన్‌బామ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సమయంలోనే భూకంపం రావడం కలకలం రేపింది. ప్రకంపనలతో హెచ్చరిక సైరన్లు మోగడంతో ప్రెస్‌మీట్‌ను తక్షణమే నిలిపివేశారు. భద్రతా సిబ్బంది అధ్యక్షురాలితో పాటు జర్నలిస్టులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కొద్దిసేపటి తర్వాత పరిస్థితి సద్దుమణగడంతో సమావేశాన్ని మళ్లీ కొనసాగించారు. మెక్సికో భూకంపాలకు అత్యంత సున్నిత ప్రాంతంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన దేశం. గతంలో 1985, 2017 సంవత్సరాల్లో వచ్చిన భారీ భూకంపాలు వేలాది మంది ప్రాణాలు తీసి, అపార ఆస్తి నష్టం కలిగించాయి. ఈసారి భూకంప తీవ్రత తక్కువగా ఉండడంతో ప్రాణ నష్టం పరిమితంగా ఉన్నప్పటికీ, ఆస్తి నష్టం మాత్రం గణనీయంగా జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# డ్రగ్స్ తీసుకుంటూ.. పోలీసులకు చిక్కిన ఎమ్మెల్యే కుమారుడు!

అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నగరంలోని నానక్‌రామ్‌గూడలో ఈగల్ టీమ్ తనిఖీలు నిర్వహిస్తుండగా.. సుధీర్ రెడ్డి పట్టుబడ్డాడు. నానక్‌రామ్‌గూడలో కొందరు డ్రగ్స్ తీసుకుంటున్నట్టు ఈగల్ టీమ్, నార్సింగి పోలీసులు సమాచారం వచ్చింది. వెంటనే అప్రమత్తమై సంయుక్త ఆపరేషన్ నిర్వహించి.. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. సుధీర్ రెడ్డితో పాటు మరొకరికి డ్రగ్స్ పరీక్ష చేయగా.. పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో సుధీర్ రెడ్డిని అరెస్టు చేసి.. డీ అడిక్షన్ సెంటర్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన్ను పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారనే కోణంలో విచారిస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ కేసు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.




## విజేత సూపర్ మార్కెట్స్ అధినేతను మర్యాదపూర్వకంగా కలిసిన డి ఎస్ ఆర్ కె ప్రసాద్..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని విజేత సూపర్ మార్కెట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జగన్ మోహన్ రావు ని ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్, మియాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు కి ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ శాలువాతో ఆయనను సత్కరించడం జరిగింది.



## అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు...

మాదాపూర్ వార్త మిర్రర్ :శిల్పారామం మాదాపూర్ లో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భంగా శనివారం సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా లండన్ నుండి విచ్చేసిన కుమారి. మేఘన లోకాభిరామా నందిని రాజు భరతనాట్య ప్రదర్శన ఆధ్యంతం అలరించింది. సత్యం డాన్స్ అకాడమీ పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం కుమార్తె శ్రీమతి మేలచెరువు కామేశ్వరి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో ప్రార్ధన గీతం , నామ రామాయణం, వన్దే మాతరం , మధురాష్టకం, కస్తూరి తిలకం, గజవదనా, భావయామి, బ్రహ్మాంజలి , అన్నయ్య, జతిస్వరం, తిల్లాన అంశాలను మౌనిస, జోషినికా, అవని, శ్రీనిజ, లాలిత్య, శాన్వి, శ్రీనిస, అనన్య లోయ, కానక మహాలక్ష్మి, విజయ, నిత్య అంజనా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ వారు పంపించిన తమిళనాడు రాష్ట్రానికి చెందిన జానపద నృత్యం కరాగం, కావడి, మార్షల్ ఆర్ట్స్ మొదలైన అంశాలను శ్రీ రాజన్ గారి బృందం అలరించింది.




## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 165వ వారం అన్నదానం....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 165వ అన్నదాన కార్యక్రమం శనివారం గంగారంలోని హెూప్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో హెూప్ సభ్యులతో పాటు చైర్మన్ కొండ విజయ్కుమార్ పాల్గొని ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ వారం అన్నదాన కార్యక్రమానికి సుమారు 3000 మంది కి పై గా పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. హెూప్ చైర్మన్ విజయ్కుమార్ అభిమాని రేణిగి రవి తిరుపతి నుండి విచ్చేసి అన్నదాన కార్యక్రమంలొ పాల్గొన్నాడు. ఈ కార్యక్రమంలో హెూప్ సభ్యులు ఘాలి కృష్ణ, రెడ్డి ప్రవీణ్ రెడ్డి, వి. విష్ణు, మారం ప్రసాద్, మీసాల పీటర్, ఎ. శంకర్ ముదిరాజ్, ముత్యాల విజయ్కుమార్, షర్ఫోద్దిన్, శ్రీను, ప్రకాష్, సంతోష్, శ్రీదత్తు తదితరులు పాల్గొన్నారు.



## గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి విజయం కోసం డివిజన్ ల సమావేశం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో మియాపూర్ డివిజన్లో పరిధిలోని నూతనంగా ఏర్పడ్డ డివిజన్లలో కాషాయపు జెండా ఎగరాలని డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది డివిజన్లోని శక్తి కేంద్ర ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు , ముఖ్య కార్యకర్తల సమావేశం మియాపూర్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అర్బన్ ఇన్చార్జి ఆలే భాస్కర్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి శేర్లింగంపల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మైపాల్ రెడ్డి సీనియర్ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు బల్దా అశోక్, రాచమళ్ళ నాగేశ్వర్ గౌడ్ జిల్లా సెక్రెటరీ మాణిక్ రావు, మనోహర్ , ఆకుల మహేష్, కుమారస్వామి విజేందర్ సింగ్ గుండె గణేష్ ముదిరాజ్, కిరణ్ కుమార్ రెడ్డి, రాజేష్ గౌడ్, చందు, శివారెడ్డి, రామకృష్ణారెడ్డి, రత్నకుమార్, ఆంజనేయులు నాగేశ్వరరావు, డి ప్రసాద్, ఎం సురేష్, శివరాజ్ బాబు, వినోద్, కే ప్రసాద్, వెంకట్, సిద్దు, ఠాగూర్, వెంకట్, రాము, శ్రీధర్, చోటారాం, సోను, డేవిడ్, ప్రసన్న, కమల్ పాండే, సత్యనారాయణ అప్పారావు, కాసిం, రెడ్డమ్మ, లక్ష్మి, ముఖేష్, రవికాంత్, సుమన్, శీను, బజరంగ్దళ్ శ్రీధర్ రెడ్డి, అనిల్, దత్తు, రవీంద్ర నాయక్, అభి, అన్ని మోర్చా ల అధ్యక్షులు బీజేవైఎం ఆకుల మన్యం ఓ బి సి మోర్చా బాలు యాదవ్ ఎస్టి మోర్చా రవీందర్ నాయక్, ఎస్సి మోర్చ పత్తి బసవ శివ, మహిళా మోర్చా మాధురి మైనార్టీ మోర్చా రురాసింగ్ మరియు పార్టీ సీనియర్ మహిళా కార్యకర్తలు సీనియర్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# భారతదేశ తొలి మహిళ సంఘ సంస్కరిణి సావిత్రిబాయి పూలే

**సావిత్రిబాయి పూలే కు ఘన నివాళులర్పించిన తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష -శ్రీనివాస్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో సావిత్రి భాయ్ పూలే గారి జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మ, నాన్న జన్మనిస్తే ఈ దేశంలో ఉండే ప్రతి ఆడపిల్ల జీవితాన్ని విద్యతో వెలిగించింది సావిత్రిబాయి పూలే, అణగారిన వర్గాల జీవితాల్లో జ్ఞాన జ్యోతులు వెలిగించి, దేశ అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధార పోసిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయులు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, గ్రామ ప్రజలు ,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విశ్వశాంతి పాఠశాలలో ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 3

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ఈరోజు మనం భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, విద్యా ప్రదాత అయిన సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకుంటున్నాము. ఆమెకు నా హృదయపూర్వక నివాళులు." ఆమె భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, కవయిత్రి అని, బాలికలు, అణగారిన వర్గాల విద్య కోసం ఆమె చేసిన పోరాటాన్ని ముఖ్యంగా ప్రస్తావించాలి. స్త్రీ విద్య, సామాజిక సమానత్వం ఆమె ముఖ్య సిద్ధాంతాలని, సమాజంలోని దురాచారాలను ధైర్యంగా ఎదుర్కొని, మహిళా సాధికారతకు పునాది వేసిన గొప్ప నాయకురాలని వివరిస్తూ, ఆమె ఆశయాలను కొనసాగించాలని పిలుపునివ్వాలి. ఆమె చూపిన మార్గంలో నడుద్దాం, ప్రతి ఒక్క ఆడపిల్ల చదువుకునేలా చూద్దాం. సమసమాజ నిర్మాణంలో క్రియాశీలకంగా పాల్గొందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ ఉపాధ్యాయులు



మహేష్, రంజిత్, అప్సర్, వెంకటేష్, రజిత, సంజన, మంజుల, శ్రీజ, స్రవంతి, సౌజన్య, కవిత, సాయి హర్ష, నిహారిక, అనూష, మమత తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్‌లో ఘనంగా శ్రీ గోదారంగనాథ స్వామివారి కళ్యాణోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 3

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం గుడికోట సమీపంలో పరమహంస పరివ్రాజకాచార్యులు జగదాచార్యులు స్వాచార్యులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి శిష్యులు, శ్రీరామానుజ పాదదాసులు, వికాస తరంగిణి బాధ్యులు, టి.వై.ఎం. ఎస్.ఈ.యు రాష్ట్ర అధ్యక్షులు, ఆర్.యు.పి.పి జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ వేల్పుల సరిత స్వామి యాదవ్ నివాసంలో ధనుర్మాసం సందర్భంగా 19వ పాశురం రోజు శ్రీ గోదారంగనాథ స్వామివారి కళ్యాణోత్సవం, అలాగే శ్రీ సత్యనారాయణ స్వామివారి వ్రతమహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ వేడుకలు వేదపండితులు రాంగోపాల్ శర్మ పర్యవేక్షణలో వేదమంత్రోచ్చరణల మధ్య వైభవంగా కొనసాగాయి. శ్రీరామానుజ పాదదాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జీయర్ స్వామివారి మంగళాశాసనాలు, శ్రీ గోదారంగనాథ స్వామివారి, శ్రీ సత్యనారాయణ స్వామివారి దివ్యానుగ్రహాలను పొంది తీర్థప్రసాదాలు, అన్నదానాలను స్వీకరించి పుణ్యఫలాలను అందుకున్నారు.



# కిష్టంపేటలో ఆర్థిక, సాంకేతిక అక్షరాష్యత అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 3

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు అల్లీపూర్ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక, సాంకేతిక అక్షరాష్యత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, మహిళా సంఘాల వారు హాజరై ఆర్థిక, డిజిటల్ అంశాలపై అవగాహన పొందారు. ఇట్టి కార్యక్రమం లో కలజాత బృందం వారు పాటలు, మేజిక్ షో ల తో పొదుపు ప్రాముఖ్యత, బ్యాంకు ఖాతాల వినియోగం, డిజిటల్ లావాదేవీలు, యూపీఐ, ఏటీఎం వినియోగ విధానం, ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణ చర్యలపై వివరించారు. అలాగే ప్రభుత్వ ఆర్థిక పథకాలు, బీమా, పెన్షన్ పథకాల గురించి గ్రామస్తులకు స్పష్టంగా తెలియజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలలో జాగ్రత్తలు పాటించాలని, ఓటీపీలు, పిన్ నంబర్లు ఎవరితోనూ పంచుకోకూడదని సూచించారు. ఈ కార్యక్రమం గ్రామస్థుల ఆర్థిక స్వావలంబనకు ఎంతో ఉపయోగపడుతుందని కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ ఆకుల అంజగౌడ్, ఉపసర్పంచ్ చందపాషా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# రేవల్లి గ్రామంలో బీజేపీకి పెరుగుతున్న ఆదరణ

**- బీజేపీ పథకాల పై విశ్వాసంతో పార్టీలో చేరిన యువత**

**- రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**

కల్వకుర్తి ఊర్కొండ జనవరి 3 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండల కేంద్రంలోని రేవెల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు గురువారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ చేతుల పై ఎర్రోళ్ల బాల్ నాగయ్య, కుమ్మరి జంగయ్య, ఎర్రోళ్ల పరుశరాములు, టి. విజయకుమార్, ఎర్రోళ్ల రాఘవేందర్, పి. ప్రేమ్ కుమార్, కే. శివ ప్రసాద్, కే. శ్రీశైలం, ఎం. ఆంజనేయులు, పి. మహేష్, ఏ. సాయిలు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో



దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ మరింత బలపడేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఊరుకొండ మండల బీజేపీ అధ్యక్షులు కే. రాజేందర్ గౌడ్, పాలమూరు కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రామ్ రెడ్డి పల్లి సర్పంచ్ ఓర్స్ ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి పరుశురాం, కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ - గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి వెల్దండ వార్త మిర్రర్ ప్రతినిధి:- వెల్దండ మండలం పల్లుతండా గ్రామానికి చెందిన రామావత్ రాములు ఇటీవలే మరణించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మరియు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ప్రభుత్వ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించబడతాయని భరోసా ఇచ్చారు. పార్టీ జిల్లా నాయకులు నాగులు నాయక్,నారాయణపూర్ తండా మాజీ సర్పంచ్ అంజి నాయక్,సుభాష్,రాఘయిపల్లి ఉప సర్పంచ్ కొండల్ యాదవ్,వార్డు సభ్యులు కృష్ణ,నాయకులు సుమన్, శ్రీను, సంతోష్,రాజేందర్, రమేష్ నాయక్, నరేందర్, రాజు (వార్డు నంబర్), శంకర్, సభావత్ గోపాల్ నాయక్,శ్రీను (వార్డు నంబర్), రమేష్ నాయక్, చంద్రశేఖర్,భీమా నాయక్, రాములు నాయక్, దామ్లా,శంకర్, రవి, నందియా, కిష్టా నాయక్ తదితర స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 3 తిరుమల తిరుపతి దేవస్థానం నిధుల నుండి 35 కోట్ల 19 లక్షలు కొండగట్టు ఆంజనేయస్వామి గుట్టపైన గదులు నిర్మాణానికి నిధులు విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయి రెడ్డి, మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య, వేణు, మాజీ ఎంపీపీ తాటి పెల్లి గంగారెడ్డి, సురకండి నాగిరెడ్డి, రాజారెడ్డి, మల్లయ్య, కనపర్తి శ్రీనివాస్, ఆలయ చైర్మన్ కాట్లే రాజిరెడ్డి, కోశాధికారి రొట్టె శ్రీధర్, బయ్యని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి ఓటర్ లిస్ట్‌లో అవకతవకల పై బీజేపీ ఫిర్యాదు

కల్వకుర్తి జనవరి 3 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మున్సిపాలిటీలో జరగనున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన ఓటర్ లిస్ట్ ముసాయిదాలో భారీగా అవకతవకలు జరిగాయని పూర్తిగా తప్పుల తడకలా ఉందని స్థానిక బిజెపి నాయకులు ఆరోపించారు శనివారం నాడు కల్వకుర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎలక్షన్ లను దృష్టిలో పెట్టుకొని విడుదల చేసిన ఓటర్ లిస్టు ముసాయిదాలో ఒక వార్డులో 10 వార్డులకు సంబంధించిన ఓట్లను బలవంతంగా కలిపారని కల్వకుర్తి పట్టణంలోని ప్రతి వార్డులో పట్టణానికి చెందిన అన్ని వార్డుల ఓటర్లను కొన్ని కలిపారని ఆరోపించారు అధికార పార్టీ నాయకులు దగ్గర ఉండి తమ నాయకులకు అనుకూలంగా ఓటర్ లిస్టులను తయారు చేశారని దీనికి కొంతమంది అధికారులు వంత పాడారని ఓటర్ లిస్టు ముసాయిదాను పూర్తిగా తొలగించి ఏ వార్డులోని ఓటర్లను అ వార్డులోనే ఉండేలా చూడాలని అలాగే కొందరు బిఎల్వోలు అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారని అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి



వివేకానంద,సీనియర్ నాయకులు నీరుకంటి రాఘవేంద్ర గౌడ్,పెద్దారి విజయ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గు%శీ%డోజు గంగాధర్, మిరియాణం శ్రీకాంత్,నరేష్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు అభిలాష్ గౌడ్,పట్టణ కోశాధికారి లక్ష్మీనరసింహ,సాయి,వంశీ, పాల్గొన్నారు

# ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 03( వార్త మిర్రర్)

మండల కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, ఆడపిల్లల విద్య కోసం జీవితాంతం పోరాడిన మహిళా చైతన్యమూర్తి, సామాజిక ఉద్యమకారిణి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన నారాయణపూర్ గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ,అలాగే కంకణాల గూడెం గ్రామ సర్పంచ్ పాలెం వీరేశం,బీసీ సంఘాల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ మాట్లాడుతూ మహిళా విద్యే సమాజాభివృద్ధికి మూలమని పేర్కొంటూ, సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్, మహిళా సంఘం అధ్యక్షురాలు సత్తెమ్మ, బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు కొప్పు రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఉప్పరగొని రాజు ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీ బచ్చగోని గాలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉప్పల లింగస్వామి, మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి , నారాయణపూర్ ఉప సర్పంచ్ పల్లె



మల్లారెడ్డి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూర్ సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొన్రెడ్డి నరసింహ, వెంకం భాయ్ తండా సర్పంచ్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల లక్ష్మయ్య ,సురపల్లి వెంకటేష్, వార్డు సభ్యులు , వివిధ సంఘాల నాయకులు , ఇటీవల ఎన్నుకోబడిన సర్పంచులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ప్రత్యేక ఓటర్ జాబితా సవరణపై బి ఎల్ వో లు బాధ్యతాయుతంగా పనిచేయాలి

**- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**

మిర్యాలగూడ, జనవరి 3:- (వార్త మిర్రర్)

మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై జరుగుతున్న సమావేశానికి బూత్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్ఓలు) రాక పోవడం పట్ల మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం స్థానిక సబ్ కలెక్టరేటు కాన్ఫరెన్స్ ఓపెన్ హాలులో జరిగిన మిర్యాలగూడ, పట్టణం, మండలం బూతు స్థాయి అధికారుల (బిఎల్ఓల) రెండో రోజు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా పేపర్ వర్క్ పూర్తి చేయనిది అవగాహన రాదని హాజరు కావాలని సంబంధిత అధికారులు పిలిపించాలని కోరారు. పేపర్ వర్క్ తర్వాత ఇంటింటికి తిరిగి జాబితాలో ఉన్న లేని వారిని గుర్తించి చేర్పులు మార్పులు చేయాలని ఆయన కోరారు. మిర్యాలగూడ మండలం, పట్టణ పరిధిలో 60 శాతం ఉందని ఆయన అన్నారు. అన్ని మండలాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మిర్యాలగూడ పట్టణం, మండలం లో మ్యాపింగ్ వేగవంతం చేయాలని ఆయన కోరారు. బిఎల్ఓలు అయిన అంగన్వాడీ టీచర్లు



బాధ్యతగా పని చేయాలని మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత అన్నారు. సమావేశంలో కార్యాలయ పరిపాలన అధికారి, ఇంచార్జీ తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, గణాంక అధికారి రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.



## మంచినీటి పైపును మరమ్మతులు చెపించిన సర్పంచ్ లోడే రఘు

సంస్థాన్ నారాయణపురం, జనవరి 3, ( వార్త మిర్రర్ ):సంస్థాన్ నారాయణపురం మండలంలోని జనగామ గ్రామంలో 9వ వార్డు లోని మంచి నీళ్ల కోసం బాధపడుతుంటే గమనించిన సర్పంచ్ లోడే రఘు గ్రామపంచాయతీ సిబ్బందితో తవ్వించడంతో పైపులో మట్టి, వేర్లు కూరుకు పోయినాయి. వాటిని దగ్గర ఉండి తక్షణమే మరమ్మతులు చేపించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కరెంటోతు కిషన్, గ్రామశాఖ అధ్యక్షులు గడ్డం రవి, ఉప సర్పంచ్ ఎర్ర సుశీల లక్ష్మయ్య, వార్డ్ మెంబర్ మంచాల రవి, మాజీ అధ్యక్షులు గడ్డం యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొలగోని వెంకటేశం గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొలెపల్లి బిక్షపతి గౌడ్, కారబార్ లోడే యాదయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది చుక్క గాలయ్య,గడ్డం ఊశయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ సిటిజన్స్ ఫిర్యాదుల దినం రోజు నాలుగు ఫిర్యాదులు

మిర్యాలగూడ, జనవరి 3:-( వార్త మిర్రర్) సీనియర్ సిటిజన్స్ ఫిర్యాదుల దినం సందర్బంగా మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ శనివారం 4 ఫిర్యాదులను స్వీకరించారు. ఒకరు కూతురుపై ఫిర్యాదు తో రాగా మరొకరు కొడుకు, కోడళ్ళ పై, వేదిస్తున్నారని కొందరు ఫిర్యాదులతో రాగ వారి వాదనలను ఫిర్యాదు దారుల, ప్రత్యర్థుల వాదనలను విన్నారు. వారందరికీ తీర్పు కాపీ పంపుతామని ఆయన తెలిపారు. ఫిర్యాది, ప్రత్యర్థులకు హిత బోధ చేస్తూ వృద్ధులు కూడా ఓపికతో ఉండాలని కోరారు. వృద్ధప్యంలో ఎవరితో వైరానికి పోకుండా ప్రశాంతంగా ఉండాలని ఆయన కోరారు. సీనియర్ సిటిజన్ ఫిర్యాదులు ఆలకించే అధికారుల బృందం సభ్యులైన మిర్యాలగూడ అర్బన్, దామరచర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్లు, వృద్ధుల సంక్షేమ శాఖధికారులు రేఖల మమత, ఎన్. చంద్రకళ పాల్గొన్నారు.



## ఘనంగా గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపురం,జనవరి03,( వార్త మిర్రర్):

యాదాద్రి భువనగిరి జిల్లా,సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుత్తా ప్రేమ్ చందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు అందరూ కలిసి నారాయణపురం స్థానిక చౌరస్తాలో శాలువా కప్పి సన్మానం చేసి కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ప్రజాసేవకే అంకితమైనటువంటి గొప్ప వ్యక్తి ప్రేమ్చందర్ రెడ్డి అని ఆయన సేవల గురించి చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను చేరుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,వార్డు నెంబర్లు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు,తదితరులు,పాల్గొన్నారు.



## సావిత్రి పూలేకు నివాళులర్పించిన ఐద్వా నేతలు

మిర్యాలగూడ , జనవరి 3:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ టూ టౌన్ ఐద్వా ఆధ్వర్యంలో చైతన్య నగర్ లో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టూ టౌన్ ఐద్వా కార్యదర్శి పాదూరు గోవర్ధన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మొదటి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్ర సృష్టించిన విప్లవ మూర్తి సావిత్రిబాయి అక్షర జ్ఞానంతో మహిళల తలరాతను మార్చిన మహాతల్లి అణగారిన వర్గాల జీవితాలలో ఆశాజ్యోతి వెలుగులు నింపిన మహానుభావురాలన్నారు. ఆడపిల్లలు చదువుకుంటే పాపం వస్తుందని మూఢనమ్మకాల మధ్య ఆమె పాఠశాల, వితంతువులు అనాథల కోసం ఆశ్రయ గృహాలు ఆశ్రమాలు ఏర్పాటు చేసి వారికి జీవన మార్గం చూపిందన్నారు. సావిత్రిబాయి పూలే కేవలం ఒక వ్యక్తి కాదు ఆమె ఒక శక్తి ఒక విప్లవం ఒక దీపం మహిళల హక్కుల కోసం మహిళల జీవితాలలో వెలుగులు నింపిన మహోన్నత మహిళా ఉపాధ్యాయురాలు జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం న్నారు కార్యక్రమంలో ఐద్వా నాయకులు యాదమ్మ హేమలత శ్వేత నిర్మల బుజ్జమ్మ ఎల్లమ్మ లావణ్య జ్యోతి శైలజ పాల్గొన్నారు



## జిల్లాస్థాయిలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

సంస్థాన్ నారాయణపురం, జనవరి 3, ( వార్త మిర్రర్ ):యాదాద్రి భువనగిరి జిల్లాలో కలెక్టర్ కార్యాలయంలో శనివారం రోజున కలెక్టర్ హనుమంతరావు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ యొక్క కార్యక్రమమునకు సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కే.ఉదయ హాజరు కావడం జరిగింది. సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ మహిళా హెడ్మాస్టర్ కె.ఉదయ మేడమ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, డీఈవో సత్యనారాయణ, ఏడి ప్రశాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు మధుసూదన్, హనీఫ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ లకు ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 3

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అంజగౌడ్, ఉపసర్పంచ్ చాంద్ పాషాకు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లలు శనివారం రోజున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కొమురవెల్లి శరత్, ముత్యాల శ్యామ్, మారంపెల్లి గంగారెడ్డి, ఎండీ హైమద్, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు విద్య, రాజకీయ, సామాజిక రంగాల్లో రాణించాలి

## మాజీ సర్పంచ్ రవి ఆధ్వర్యంలో మహిళలకు ఘన సత్కారం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 3మహిళలు విద్య, రాజకీయ సామాజిక సేవా రంగాల్లో రాణించాలని రామాజిపేట మాజీ సర్పంచ్, రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి అన్నారు. మండలం లోని రామాజిపేట గ్రామ రామాలయ కళ్యాణ మండపం లో మాజీ సర్పంచ్ వాసరి రవి ఆధ్వర్యంలో గ్రామం లో నూతనంగా ఎన్నికైన మహిళ వార్డు సభ్యులను, ఐకేపీ మహిళ సంఘ ప్రతినిధులను, సి.ఎ లను, ఎ.ఎన్.ఎమ్, ఆశ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహిళలు గ్రామ స్థాయిలో ప్రజలకు విశిష్ట సేవలు అందించడం శుభపరిణామం అని,ప్రతి ఒక్క మహిళ తమ పిల్లలను విద్య, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించే విధంగా తీర్చి దిద్దాలని, సావిత్రి బాయి పూలే, ఝన్సీ రాణి లాంటి స్త్రీ మూర్తులను ఆదర్శ వంతంగా తీసుకోవాలని అన్నారు. మహిళలకు సమాజంలో గౌరవం దక్కినప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని అన్నారు. అనంతరం మహిళా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ మోహన్, ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, వార్డు సభ్యులు ఇద్దం మమత తిరుపతి రెడ్డి, మర్రి కళ్యాణి తిరుపతి యాదవ్, జల, ఎ.ఎన్.ఏం జలజ, ఆశ కార్యకర్తలు నాగిరెడ్డి లత, సూర మమత, పడిగెలా లావణ్య, రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు, గ్రామ నాయకులు దుగ్యాల లక్ష్మీపతి రావు, బేతి వంశీ రెడ్డి, ఇద్దం గంగారెడ్డి, విజయ్, ఐకేపీ సి. ఎ లు కవిత, రఫియా, వార్డు సభ్యులు కంటే భూమేష్ పాల్గొన్నారు.



## మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకుందాం.

**స్వచ్ఛభారత్ స్ఫూర్తి- ఇది మన గ్రామాన్ని ఆరోగ్యంగా .పరిశుభ్రంగా ఉంచే ఒక గొప్ప కార్యక్రమం.**

**స్వచ్ఛభారత్ లో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి**


యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ స్ఫూర్తితో గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి గ్రామం లోని 5. 6.వ వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యకరమైన జీవనానికి నాంది అని. అన్నారు. ప్రతి ఇంటిలో తడి పొడి చెత్తను వేరుచేసి వాటిని సరైన రీతిలో నిర్మూలించాలి వీలైనంతవరకు ప్లాస్టిక్ వాడకుండా ఉండాలి చెట్లను నాటాలి మరియు మురికి కాలువలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇది మన అందరి బాధ్యత అని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం హానికరమైన వ్యాధులు రాకుండా కాపాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఆధునిక విద్యాభారతి వైతాళికురాలు సావిత్రిబాయి పూలే

**స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్**

రామంతపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి

మహిళలు, దళితులు, శూద్రులు చదువు పొందకూడదనే కఠినమైన సామాజిక ఆంక్షలు ఉన్న కాలంలో, వాటన్నిటినీ ఛేదించి విద్య మాత్రమే విముక్తికి మార్గమని నిరూపించిన ధైర్యశాలి సావిత్రిబాయి పూలే.ఆధునిక విద్యాభారతి వైతాళికురాలు అణచివేత,అవమానం, అపహాస్యం వంటి ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ కూడా సమానత్వం, మానవత్వం, న్యాయం అనే విలువల కోసం ఆమె అలుపెరుగకుండా పోరాడారు. ఆమె దృష్టిలో చదువనేది కుల, లింగ వివక్ష నుంచి విముక్తి పొందే ఆయుధం. ఇలాంటి పోరాటాల ఫలితంగానే బాలికల విద్య, దళితుల చదువు, వితంతువుల జీవితాల్లో వెలుగు మొదలైనాయి. సావిత్రిబాయి పూలే కేవలం బోధనకే పరిమితం కాలేదు. అనాథల, వితంతువుల, రోగుల సేవలోనూ పాల్గొని ఉపాధ్యాయ వృత్తికి మానవీయ విలువలను జోడించారు. భారతీయ సమాజంలో అట్టడుగువర్గాల జీవితాల్లో ప్రత్యక్షంగా సంస్కరణలు తీసుకొచ్చిన తొలి వ్యక్తిగా ఆమెను పరిశీలిస్తే, సావిత్రిబాయి పూలే నిజమైన మొదటి సంఘసంస్కర్త. సమాజం కోసం జీవించి, సమాజం కోసం మరణించిన వ్యక్తి మాత్రమే అసలైన సంఘసంస్కర్త అవుతారు. ఆ ప్రమాణానికి పూర్తిగా సరిపోయిన తొలి వ్యక్తి ఆమె.సావిత్రిబాయి ఉద్యమం సమగ్ర మానవ విముక్తిని లక్ష్యంగా పెట్టుకుంది. మహిళ, శూద్రుడు, అతిశూద్రుడు అనే భేదాలను ఒక్కరీతిగా ప్రశ్నించిన సంస్కర్త ఆమె. సమకాలీన సంస్కర్తలు సమాజంలోని ఒక్కో అన్యాయాన్ని మాత్రమే ఎదుర్కొంటే, ఆమె మూల వ్యవస్థలనే ప్రశ్నించారు. అందుకే ఆమెను కేవలం ఒక మహిళా సంస్కర్తగా కాకుండా, భారతదేశంలోని అత్యంత విప్లవాత్మక సామాజిక సంస్కర్తగా గుర్తించాలి. నేటి మహిళా ఉపాధ్యాయులకు సావిత్రిబాయి నిజమైన ఆదర్శం. ఆమె ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాక, సమాజ మార్పునకు శక్తిమంతమైన సాధనంగా భావించారు. తీవ్రమైన సామాజిక వ్యతిరేకత, అవమానాలు ఎదురైనా బాలికల విద్య కోసం ధైర్యంగా ముందుకు సాగారు. ఆడపిల్లలకు చదువు అందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్న దూరదృష్టితో బోధించారు. ప్లేగు వ్యాధి తీవ్రంగా వ్యాప్తి చెందుతున్న సమయంలో ఆయా రోగులకు సేవ చేస్తూ ప్రాణాలు కోల్పోవడం ఆమె త్యాగభావానికి పరాకాష్ఠ. నేటి మహిళా ఉపాధ్యాయులంతా సావిత్రిబాయిని ఒక చారిత్రక వ్యక్తిగా మాత్రమే కాక, వృత్తి నిబద్ధతకు, సామాజిక బాధ్యతకు నిదర్శనంగా చూడాలి. ఆమె జీవితాన్ని అనుసరించడం ద్వారా మాత్రమే ఉపాధ్యాయ వృత్తికి నిజమైన గౌరవం వస్తుంది.సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరపడం గౌరవప్రదమైన విషయమే. అయితే ఆమె ఆశయాలు కేవలం సభలు, ప్రసంగాలు, పూలమాలలకే పరిమితమైతే అది ఆమె చేసిన త్యాగానికి న్యాయం చేసినట్లు కాదు. ఆమె జీవితమంతా ఆచరణాత్మక పోరాటమేబీ కాబట్టి ఆమెను స్మరించుకోవడం కూడా కార్యాచరణ రూపంలోనే ఉండాలి. మహిళా విద్య, దళిత%-% వెనుకబడిన వర్గాల చదువు, సమానత్వం, ఆత్మగౌరవం... ఇవే సావిత్రిబాయి ప్రధాన లక్ష్యాలు. నేటి కాలంలో కూడా బాలికల డ్రాప్ అవుట్లు, విద్యలో అసమానతలు, సామాజిక వివక్ష కొనసాగుతూనే




ఉన్నాయి. వీటిని నిర్మూలించేందుకు నాణ్యమైన ప్రభుత్వ పాఠశాలలు, బాలికలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, పేద విద్యార్థులకు నిరంతర సహాయం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. విద్యను కేవలం డిగ్రీలకే పరిమితం చేయకుండా, ప్రశ్నించే చైతన్యం, సామాజిక బాధ్యతను పెంపొందించేలా రూపొందించాలి. అప్పుడే సావిత్రిబాయి ఆలోచనలు సజీవంగా నిలుస్తాయి. అందువల్ల, ప్రభుత్వం సావిత్రిబాయి జయంతిని జరపడం కంటే, ప్రధానంగా ఆమె లక్ష్యాలను కొనసాగించే విధానాలు అమలు చేయడమే నిజమైన నివాళి అవుతుంది అని అన్నారు విద్యావేత్త రాపర్తి సురేష్ గౌడ్

# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

**సావిత్రి బాయి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన**

**పిసిసి ప్రతినిధి జెక్కిడి ప్రభాకర్ రెడ్డి**

ఎల్బీనగర్ 3 జనవరి మహనీయురాలు సావిత్రి బాయి పూలే 195 వ జయంతి వేడుకలను ఎల్బీనగర్లో ఘనంగా నిర్వహించారు. టిపిసిసి ప్రతినిధి శ్రీ జక్కిడి ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూభారతదేశంలో మహిళా విద్యకు పునాదులు వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.మహిళలు, దళితులు, పేద వర్గాలకు విద్యే ఆయుధమని నమ్మి, అనేక అవరోధాలను ఎదుర్కొంటూ పాఠశాలలు ప్రారంభించారని అన్నారు. బాల్య వివాహాలు, కుల వివక్ష, మహిళలపై అణచి వేతకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశాలి అని, భర్త జ్యోతిరావు పూలే తో కలిసి సామాజిక సమానత్వం కోసం ఉద్యమించారని గుర్తు చేశారు.మహిళలకు చదువు హక్కు కల్పించడం ద్వారా సమాజ మార్పుకు దారి చూపిన మహానుభావురాలు అని అన్నారు. నేటి తరాలు ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్య, సమానత్వం కోసం కృషి చేయాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్లెం నర్సింహా రెడ్డి, ఎర్రంబెల్లి సతీష్ రెడ్డి, పృథ్వీరాజ్, శ్యామల్ రెడ్డి, కుమ్మరి శంకరయ్య, విఠల్ రెడ్డి, నాయకులు రాజశేఖర్ రెడ్డి, మహిళా నాయకులు రమణమ్మ, బీసీ సెల్ నాయకులు రఘుపతి, రాజశేఖర్,



సేవాదళ్ నాయకులు అజయ్, గిరి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇరిగి రమేష్, మైనారిటీ సెల్ నాయకులు జాకీర్, మరియు నాగయ్య గౌడ్, నాగిరెడ్డి, యాదయ్య, శ్రీనివాస్, మరియు పూలే సంఘ నాయకులు శ్రీధర్, స్వామి, ఆనంద్, సైదులు, మధుసూదన్ రావు, నరసింహ గౌడ్, సోమప్ప, పిడికిలి రాజు, కెవి గౌడ్ జక్కిడి సత్య తేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే 195 వ జయంతి కార్యక్రమం..

**ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యూ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఘనంగా నిర్వహణ..**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యూ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో వి అనిత అధ్యక్షతన మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం ఎ నగర్ లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఎ ఐ ఎఫ్ డి డబ్ల్యూ రాష్ట్ర నాయకులు తాండ్ర కళావతి, పి భాగ్యమ్మ పూల మాలవేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలందరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు అదేవిధంగా సమాజం కోసమే జీవించి సమాజం కోసమే మరణించిన వ్యక్తి మాత్రమే సావిత్రిబాయి పూలే అని అన్నారు. సావిత్రిబాయి పూలేను స్త్రీలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు స్త్రీలను కుటుంబాలకు చెందిన ఆస్తులుగా భౌతిక లైంగిక అవసరాలకు ఆర్థిక ప్రయోజనాలకు ఒక యంత్రంగా మాత్రమే చూసే పరిస్థితులు ఈనాటి సమాజంలో ఉన్నాయని వాటన్నిటిని నిలదొక్కుకొని స్త్రీలు అన్ని రంగాలలో రాణించాలని అదేవిధంగా స్త్రీల జీవన స్థితిగతులు విద్య నేర్చుట ద్వారానే సాధ్య సాధ్యమవుతుంది, అలాగే సావిత్రిబాయి పూలే సమాజంలో ఆ సమతల మీద అలుపెరుగని పోరాటం చేశారని,బడుగు బలహీన వర్గాలకు విద్య వ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ




వారి ఆశయ సాధనకు పునరంకితం కావాలని కోరారు. ఈ జయంతి కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు కుంభం సుకన్య,శివాని , ఇందిర రాణి పుష్పలత సుల్తానా బేగం రజియా బేగం గీత లక్ష్మీ, అమీనా బేగం, రాణి యువజన సంఘ నాయకులు వనం సుధాకర్, టీ అనిల్ కుమార్,ఇస్లావత్ దశరథ్ నాయక్, డి మధు సూదన్, పల్లె మురళి, డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాకు పునర్జన్మనిచ్చింది కొండగట్టు అంజన్న:

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్!**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 3

ఏపీ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ. 35.19 కోట్ల తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో



భక్తుల వసతి కోసం 96గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. పవన్ కళ్యాణ్ తోపాటు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, తెలంగాణ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కొండగట్టు అంజన్న అంటే నాకు సెంటిమెంట్. అంజన్న ఆశీస్సులతోనే ప్రమాదం నుంచి బయటపడ్డ, కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అభివృద్ధికి నా వంతు సాయం చేస్తానని పవన్ అన్నారు. గతంలో దర్శనానికి వచ్చిన ప్పుడు దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని కోరారు. తిరుమల తిరుప తి దేవస్థానం సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది. అంజన్న ఆశీస్సులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పవన్ అన్నారు. గిరి ప్రదక్షిణ అంశాన్ని నా దృష్టికి తెచ్చారు. కొండగట్టు గిరి ప్రదక్షిణకు సహాయం చేస్తామని పవన్ చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పవన్ కళ్యాణ్ కృతజతలు తెలిపారు. రేవంత్ రెడ్డి పూర్తిగా సహకరిస్తున్నారని, ఆంజన్న ఆశీస్సులు ఆయనకు ఉండాలని పవన్ పేర్కొన్నారు.





# సాయిబాబా దేవాలయంలో సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 3

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల సాయిబాబా దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో పండితులు శివశంకర్ శర్మ ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ఘనంగా నిర్వహించారు. భక్తులు తమ మొక్కులను చెల్లించుకుని, పిల్లలు కుటుంబ సభ్యులు అందరూ క్షేమంగా ఉండాలని ఆ సాయిబాబాను వేడుకున్నారు.. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల రమేష్, మహిపాల్ రెడ్డి, కొల్లూరీ వేణు, నాగిరెడ్డి, రవీందర్, నరేష్, రాజేశం, లక్ష్మయ్య, రమేష్, లింబాద్రిగౌడ్, మధు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు..



**సాహెబ్ నగర్ త్రినేత్ర ఆంజనేయ స్వామిని దర్శించుకుని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ**

ఎల్బీనగర్ 3 జనవరి ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ లో గల ప్రాచీన కాల సాహెబ్ నగర్ త్రినేత్రం ఆంజనేయ స్వామి ఆలయాన్ని మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ శనివారం సందర్శించారు. మంత్రి సర్వే సత్యనారాయణ రాకను తెలుసుకున్న స్థానిక నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. త్రినేత్రం ఆంజనేయ స్వామి ఆలయంలోని ఆంజనేయస్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. శివాలయంలోని పరమశివుడికి అభిషేకం చేసి శివుడిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ అభయాంజనేయ టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ త్రినేత్ర ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి సన్నిధానాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి గురు స్వాములు కొత్త శ్రీధర్ గౌడ్, బద్దుల మల్లేష్ యాదవ్, చెరుకు జగన్ గౌడ్ గురుస్వాములు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కేంద్రమంత్రి సర్వే నారాయణ ను స్థానిక నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ముందుగా పూజలు చేసిన కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ ను వేద పండితులు ఆశీర్వచనాలు అందజేసి తీర్థ ప్రసాదాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కొత్త శ్రీధర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్ద గోని చందు గౌడ్, గురు స్వాములు బద్దుల మల్లేష్ యాదవ్, చెరుకు జగన్ గౌడ్, అడాల రమేష్, స్థానిక నాయకులు కొంగరి మహేష్, సమ్రెడ్డి భుజంగారెడ్డి, గండికోట సైదులు, శివ, వేణు, భాస్కర్, శ్రీనివాస్ అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గూటికి విడుదల రజనీ...

చిలుకలూరిపేట వైసీపీ ఇంచార్జ్, మాజీ మంత్రి విడదల రజనీ వైసీపీకి గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకున్నారని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఒకటి, రెండు రోజుల్లో దీనిపై అధికారిక ప్రకటన చేస్తారని అంటున్నారు. అయితే ఆమె ఏ పార్టీలో చేరుతారన్నదానిపై క్లారిటీ లేదు. గతంలో హడావుడి చేసే ఆమె ఇటీవల రాజకీయంగా సైలెంట్ గా ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. విడదల రజనీ గత ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేసి యాభై వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. అక్కడ అయితే గెలవడం కష్టమని 2019లో తాను పోటీ చేసి గెలిచిన చిలుకలూరిపేట నియోజకవర్గానికే మళ్లీ వచ్చారు. అక్కడ ఏడాదిగా పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ ఇటీవల పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి .. గుంటూరు జిల్లాలో ఇంచార్జులను మార్చాని నిర్ణయించుకున్నారు. రేపల్లెలో పార్టీ నేతలు ఎవరూ బలంగా లేకపోవడం, సామాజిక సమీకరణాలతో విడదల రజనీని అక్కడ పని చేసుకోవాలని సూచించారు. విడుదల రజనీ భర్త కాపు సామాజికవర్గం, ఆమె ముదిరాజ్ వర్గానికి చెందిన వారు. ఈ కారణంగా రేపల్లెలో అయితే సామాజికపరంగా కలసి వస్తుందని అక్కడకు వెళ్లి పని చేసుకోవాలని సూచించారు. రేపల్లె వైసీపీ నేత మోపిదేవి వెంకటరమణారావు టీడీపీలో చేరిపోయారు. రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా వదులుకున్నారు. ఆయన మళ్లీ వైసీపీలోకి వచ్చే అవకాశం లేదు. అలాగే గత ఎన్నికల్లో వైసీపీ త రపున పోటీ చేసిన మాజీ మంత్రి ఈపూరి సీతారావమ్మ కుమారుడు ఈపూరి గణేష్ సమర్థంగా పని చేయడం లేదని ఆయన వల్ల కాదని వైసీపీ అధినాయకత్వం క్లారిటీకి వచ్చింది. అందుకే మార్చాలని నిర్ణయించుకుంది.కానీ టీడీపీకి కంచుకోట లాంటి రేపల్లే నియోజవకర్గానికి వెళ్లి తాను మరోసారి రాజకీయంగా బలవడానికి సిద్ధంగా లేనని విడదల రజనీ చెబుతున్నట్లుగా తెలుస్తోంది. చిలుకలూరిపేట నియోజవకర్గంలోనే ఇంచార్జ్ గా కొనసాగిస్తే తాను పార్టీలో ఉంటానని మరోసారి మార్చాలని అనుకుంటే తాను పార్టీ మారిపోతానని ఆమె పార్టీ ముఖ్యులకు సంకేతాలు పంపారు. అయితే పార్టీ నుంచి ఆమెకు ఇంకా సానుకూల స్పందన లేదు. అందుకే ఆమె పార్టీ మారిపోతారన్న లీకులు వస్తున్నాయని చెబుతున్నారు. ఒక వేళ జగన్.. మనసు మార్చుకుని చిలుకలూరిపేట ఇంచార్జ్ గానే కొనసాగాలని ఆఫర్ ఇస్తే.. విడదల రజనీ పార్టీ మారే అవకాశాలు లేవని చెబుతున్నారు.